జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
ఆదివారం | 11 | జనవరి | 2026 ◆ పేజీలు : 4

## బిట్స్ పిలాని యంగ్ అలుమ్ని అచీవర్స్ అవార్డు- 2026 అందుకున్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

◆ హైదరాబాద్ బిట్స్ పిలాని గ్లోబల్ సమ్మిట్ లో అలుమ్ని అచీవర్స్ అవార్డును జిల్లా కలెక్టర్ కు ప్రధానం చేసిన మంత్రి శ్రీధర్ బాబు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** ప్రపంచ స్థాయి విద్యా సంస్థ బిట్స్ పిలాని అందించే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన యంగ్ అలమ్నస్ అచీవ్ మెంట్ అవార్డ్స (YAAA)– 2026 ను ఖమ్మం జిల్లా కలెక్టర్

మిగతా 2 లో...



# విద్యానగర్ కాలనీలో 4 కోట్లతో సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణం

- గత 2 సంవత్సరాలలో విద్యా నగర్ అభివృద్ధికి 12 కోట్ల రూపాయలు మంజూరు
- ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి ఒకటవ డివిజన్ విద్యానగర్ లో సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** విద్యానగర్ కాలనీలో 4 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైయిన్ ల నిర్మాణం చేపట్టామని, వచ్చే సీజన్ నాటికి ఒక మీటర్ కూడా గ్యాప్ లేకుండా పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రి, శనివారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి ఒకటవ డివిజన్ విద్యానగర్ లో పర్యటించి 4 కోట్ల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు.ఈ సందర్భంగా

మిగతా 2 లో...



## చైనా మాంజా విక్రయించిన వినియోగించిన చర్యలు

### పోలీస్ కమిషనర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** స్థానిక పక్షులతో పాటు, ప్రజలకు ప్రమాదకరంగా మారిన చైనా మాంజాను ఎవరైనా విక్రయించిన, వినియోగించిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సంక్రాతి పండుగ సమిపిస్తున్నవేళ యువత గాలి పటాలను ఎగురవేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో యువత అధికంగా చైనా మాంజా ఉపయోగించి గాలి పటాలను ఎగుర వేయడం ఆసక్తి కనబరుస్తారు. కాని యువత వినియోగించే చైనా మాంజా ( సింథటిక్ దారం, గాజు పొడి) చాలా ప్రమాదకమని, ఈ దారాన్ని ఉపయోగించడం ద్వారా పక్షుల గొంతు, రెక్కలు తెగిపోవడం, మనుషులకు గాయాలు కావడం జరుగుతుంది.ఎవరైనా చైనా మాంజా విక్రయించిన

మిగతా 2 లో...

## ఎక్సైజ్ దాడులు... ఇరువురు పై కేసు నమోదు

**నేలకొండపల్లి, జనవరి 10 ప్రజా జ్యోతి:** ఎక్సైజ్ సర్కిల్ లో అధికారులు జరిపిన దాడులలో ఇరువురు పై కేసు నమోదు చేశారు. నేలకొండపల్లి ఎక్సైజ్ సీఐ ఎస్.రమేష్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి ఎక్సైజ్ సర్కిల్ లోని శంకరగిరితండా లో శనివారం దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 10 లీటర్ల సారా, 1 స్కూటీ, 1 మొబైల్ ను స్వాధీనం చేసుకున్నారు. ఇరువురు పై కేసు నమోదు చేశారు. వారిలో సూర్యాపేట జిల్లా, మోతె మండలం కు చెందిన వెంకటరమణ అనే బెల్లం వ్యాపారీ పరారీలో ఉన్నారు. పార్వతి అనే మహిళ ను అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ



మిగతా 2 లో...

## రోడ్డు పోశారు... సైడు మరవ మరిచారు

**ఖమ్మం –వైరా జనవరి 10ప్రజాజ్యోతి:** వైరా రింగ్ రోడ్డు సెంటర్ నుండి ప్రాజెక్టు కుడికాలవ వరకు గత ఏడాదిలో కోటి నిధులతో సెంట్రల్ లైటింగ్ నిర్మాణంతోపాటు 30 అడుగుల వెడల్పుతో సి సి రోడ్డు పోశారు. అయితే సైడు మరవ పోయాల్సి ఉంది, నెలలు గడుస్తున్న, మరవ పోయక పోవటంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. నిజానికి ఈ రోడ్డు వంద గొలుసుల వైశాల్యం ఉంది. అంటే 77 అడుగుల వెడల్పుతో నిర్మించాల్సిన రోడ్డుని, ఆక్రమణ దారులను ఖాళీ చేయించలేక, అనేక రాజకీయ పరిణామాలతో 30 అడుగులకు కుదించి ఇరుకు రోడ్డు పోసిన విషయం తెలిసిందే, అప్పట్లో రోడ్డు వెడల్పు విషయంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో అనేక ఆందోళనలు జరిగాయి. అయినప్పటికీ 30 అడుగులలోనే రోడ్డు పోయడం జరిగింది. వెసిన రోడ్డుకైనా, అధికారులు ఇరువైపులా మరవ పోయించాలని, ప్రజలు కోరుతున్నారు.



## ఎక్సైజ్ దాడులు...ఇరువురు పై కేసు నమోదు

(మొదటి పేజీ తరువాయి...)

సుంకరి రమేష్ మాట్లాడారు.....ఎక్సైజ్ అధికారులు అక్రమరవాణాదారులను పట్టుకోవటానికి చర్యలు తీసుకుంటున్నప్పటికీ కొంత మంది సోషల్ మీడియా, కొన్ని పత్రికలలో తమకు వ్యతిరేకంగా వార్తలు వ్రాయటం దురదృష్టకరమన్నారు. ఈ దాడులలో ఎస్సై లత, సిబ్బంది శ్రీనివాస్, సంపూర్ణ, బలరాం, వినిత్ తదితరులు పాల్గొన్నారు.

## బిట్స్ పిలాని యంగ్ అలుమ్ని అచీవర్స్ అవార్డు- 2026 అందుకున్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి






(మొదటి పేజీ తరువాయి...)

అనుదీప్ దురిశెట్టి అందుకున్నారు. శనివారం హైదరాబాద్ క్యాంపస్ బిట్స్ పిలాన్ ఇన్స్టిట్యూట్ నందు జరిగిన గ్లోబల్ సమ్మిట్ లో యంగ్ అలమ్నస్ అచీవ్ మెంట్ అవార్డ్ 2026 (YAAA) ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర సమాచార, సాంకేతికత, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతులమీదుగా అందుకున్నారు. యువ వయసులోనే పరిపాలనా రంగంలో అసాధారణ ప్రతిభను ప్రదర్శిస్తూ, ప్రజాసేవలో నూతన ఆలోచనలతో కూడిన పాలన అందిస్తున్నందుకు గాను ఈ అరుదైన గౌరవానికి ఆయనను ఎంపిక చేసినట్లు బిట్స్ పిలాని అలుమ్ని రిలేషన్స్ కమిటి అధికారికంగా ప్రకటించింది.దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన బిట్స్ పిలాని ప్రతి సంవత్సరం అత్యంత కఠినమైన ఎంపిక ప్రక్రియ ద్వారా కొద్ది మంది అలుమ్నీలకే ఈ అవార్డును ప్రదానం చేస్తుంది.విద్యాభ్యాసం పూర్తయ్యాక తక్కువ కాలంలోనే తమ రంగాల్లో విశేష విజయాలు సాధించి, సంస్థకు గర్వకారణంగా నిలిచిన అలుమ్నీలను గుర్తించి ఈ అవార్డును బిట్స్ పిలాని అందిస్తున్నారు.

## చైనా మాంజా విక్రయించిన వినియోగించిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

వినియోగించిన జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు.చట్టవిరుద్ధమైన చైనా మాంజా నియంత్రణ కై ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఎవరైనా చైనా మాంజా విక్రయాలకు పాల్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# విద్యానగర్ కాలనీలో 4 కోట్లతో సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి...)



మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ విద్యానగర్ కాలనీలో 4 కోట్ల రూపాయలు విలువ గల 20 సిసి రోడ్లు, 13 సిసి డ్రైయిన్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. విద్యానగర్ కాలనీ ఏర్పడి 10 నుంచి 15 సంవత్సరాలు గడిచినా గత పాలకులు గంపెడు కాంక్రీట్ అభివృద్ధి పనులు చేపట్టలేదని, ప్రజల ఆశీర్వాదంతో వచ్చిన ప్రజా ప్రభుత్వం గత 2 సంవత్సరాలలో 12 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు మంజూరు చేశామని అన్నారు.వచ్చే సీజన్ నాటికి ఒక మీటర్ ఖాళీ లేకుండా విద్యానగర్ కాలనీలో సిసి రోడ్లు, డ్రైయిన్లు నిర్మిస్తామన్నారు. పేదలకు సంక్షేమం అందించడంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు జారీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూనే అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు. గ్రామాలు, పట్టణాలలో మౌళిక వసతుల కల్పన, సాగు నీరు, త్రాగునీటి సరఫరా పనులు ప్రాధాన్యతతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ 4 కోట్ల రూపాయల విలువ గల 3.2 కిమి సిసి రోడ్లు, 1.5 కిలో మీటర్ల డ్రైయిన్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఖమ్మం ఒకటవ డివిజన్ లో 9 కోట్ల రూపాయలు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపట్టామని, సాచురేషన్ పద్ధతిలో డివిజన్ మొత్తం సిసి రోడ్లు, డ్రైయిన్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఒకటవ డివిజన్ కార్పొరేటర్ తేజావత్ హుస్సేన్,ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు,ఆర్డీఓ నరసింహా రావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ సైదులు, మునిసిపల్ ఇంజనీర్లు, ఎన్పిడిసిఎల్,సంబంధిత శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయ విలువలకు నిలువెత్తు ప్రతీక టీ.కే. లక్ష్మణ రావు

- టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** జర్నలిస్టుల గౌరవం,హక్కులు,సంక్షేమం కోసం జీవితాంతం పోరాడిన సీనియర్ పాత్రికేయుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక సభ్యులు టీ.కే. లక్ష్మణ రావు సంస్మరణ సభను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ – హెచ్-2843) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.సభ ప్రారంభంలో లక్ష్మణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, ఆయన ఆత్మశాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు టి.సంతోష్ చక్రవర్తి, కార్యదర్శి నానబాల రామకృష్ణ లు మాట్లాడుతూ, లక్ష్మణ రావు మృతి జర్నలిస్టు సమాజానికి తీరని లోటని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన పోరాట పటిమ టిడబ్ల్యూజేఎఫ్‌కు ఎప్పటికీ మార్గదర్శకమని పేర్కొన్నారు.ఉదయం, వార్త, సాక్షి వంటి ప్రధాన పత్రికల్లో పనిచేసిన సీనియర్ పాత్రికేయుడిగా లక్ష్మణ రావు చిన్న–పెద్ద తేడా లేకుండా అందరితో స్నేహంగా మెలిగేవారని వక్తలు గుర్తు చేశారు.తెలుగు భాషపై అపారమైన పట్టు, వృత్తిలో ఎంత ఒత్తిడి ఉన్నా చిరునవ్వుతో వ్యవహరించే వ్యక్తిత్వం ఆయన ప్రత్యేకతలని కొనియాడారు.జర్నలిస్ట్స్ ఫెడరేషన్ స్థాపనలో ఆయన పోషించిన పాత్ర రాబోయే తరం జర్నలిస్టులకు ఆదర్శమని తెలిపారు.ఈ సంతాపసభలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కుంభం రవికుమార్, టీబీజేఏ జిల్లా అధ్యక్షుడు వందనపు సామ్రాట్ గుప్తా, వీడియో గ్రాఫర్స్ జిల్లా అధ్యక్షుడు అమరబోయిన ఉపేందర్, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, టిడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షుడు గంటెల కుమార్,టీబీజేఏ నగర అధ్యక్షుడు ఎలుగోటి వెంకట్, ప్రెస్ క్లబ్ కోశాధికారి కొదుమూరి భద్రయ్య, నగర కార్యవర్గ సభ్యుడు చిన్నంశెట్టి రాంబాబు తదితరులు పాల్గొని టీ.కే. లక్ష్మణ రావుకు ఘనంగా నివాళులర్పించారు.



# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో విలేకరుల సమావేశం

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన పత్రికా విలేఖరుల సమావేశం ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎం జి ఎన్ ఆర్ ఇ జి ఏ బచావో సంగ్రామ్ పేరిట పెద్ద ఎత్తున ప్రజలకు తెలియజేయాలని అదే విధంగా 2005లో యు పి ఏ ప్రభుత్వం చేసిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం హక్కుల ఆదారిత చట్టం, ఇది ప్రతి గ్రామీణ కుటుంబానికి వేతన ఉపాధిని డిమాండ్ చేసి చట్టపరమైన హక్కును హామీ ఇస్తుందని,డిమాండ్ వచ్చిన 15 రోజుల్లోపు రాష్ట్రం ఉపాధిని అందించటానికి చట్టబద్ధంగా కట్టుబడి ఉంటుందని, లేకపోతే నిరుద్యోగ భృతి చెల్లించబడుతుందని, ఈ చట్టపరమైన అర్హత ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఏ యొక్క నిర్వహించే లక్షణం ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఏ గ్రామీణ జీవనోపాధి భద్రతకు మూల స్థంభంగా ఉండి, ఏటా 5-6 కోట్ల ఉపాధిని ఇస్తూ కష్టాల వలసలను తగ్గిస్తూ,గ్రామీణ వేతనాలను పెంచుతూ మన్నికైన సమాజ ఆస్తులను సృష్టిస్తుందని,డిమాండ్ ఆధారిత డిజైన్ హామీ ఇవ్వబడిన బ్యాంకుల ద్వారా చెల్లింపులు ద్వారా మహిళలు, దళితులు, ఆదివాసీలు మరియు అణగారిన వర్గాలకు ప్రయోజనం చేకూర్చాయని ఈ పని దినాలలో 60 శాతం మహిళలు లబ్ధిపొందారని అట్టి పథకానికి తూట్లు పొడుస్తూ కేంద్ర ప్రభుత్వం (బి జె పి) కొత్త వీబీ జీ రామ్ జీ చట్టం ఈచట్రం నుండి ప్రాధమిక నిష్క్రమణను సూచిస్తూ పనికి చట్టపరమైన హామీని తొలగిస్తూ తీసుకొన్న నిర్ణయాన్ని కేంద్రీకరిస్తుంది.గ్రామసభలు,గ్రామపంచాయితీలను బలహీన పరుస్తూ కేంద్రం యొక్క వేతన సహకారాన్ని 90 శాతం నుండి 60 శాతానికి తగ్గిస్తూ తద్వారా రాష్ట్రాలు మరియు గ్రామీణ,వలస కార్మికులపై ఆర్థికభారం మోపుతూ బడ్జెట్ పరిమితి కేటాయింపులు,వ్యవసాయ సీజన్ లో పనిపై పరిమితులు, వేతన రక్షణ తొలగించి తప్పనిసరిగా ఉపాధిని తగ్గించడానికి,వేతనాలను అణచివేయడానికి గ్రామీణ దుస్థితికి దారితీస్తుందని ఈ కార్యక్రమం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించి ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఏ ఆధారమైన శ్రమ,గౌరవం మరియు గ్రామ స్వపరిపాలన విలువలను నీరుగార్చే ప్రయత్నాన్ని మరింత ప్రతిబింబిస్తుంది. గ్రామీణ, వలస కార్మికుల జీవనోపాధిపై ఈ దాడి తీవ్రతను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం గ్రామీణప్రాంత ప్రజలకు పని చేసే హక్కును రక్షించటానికి, ఎంజిఎన్ఆర్ఇజిఏ ను దాని అసలు హక్కుల ఆధారిత రూపంలో పునరుద్ధరించటానికి జాతీయ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, సోనియా గాంధీ,రాహుల్ గాంధీ ల ఆదేశానుసారం టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్,ఏ ఐ సి సి సెక్రటరీ పెరుమాళ్ విశ్వనాథన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు మరియు సహచర మంత్రివర్గ సూచన మేరకు రానున్న రోజులలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని,మహాత్మా గాంధీ పేరును యధావిధిగా ఉంచాలని కోరుతూ వీబీ జీ రామ్ జీ చట్టానికి వ్యతిరేకంగా ఏ ఐ సి సి,టి పి సి సి ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా ఈనెల 20 వ తేదీ నుండి విడతలవారీగా, జిల్లా,నియోజకవర్గ,పట్టణ,మండల కేంద్రాలలో మరియు ప్రతి గ్రామంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించి తద్వారా కేంద్ర ప్రభుత్వం తిరిగి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం అమలుకు కార్యాచరణ చేస్తున్నామని తెలిపారు.అనంతరం నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం సాధించి పెట్టిన మహాత్మా గాంధీ పేరును తొలగించటం,గతంలో ఉపాధి హామీ పథకం 90 శాతం కేంద్ర ప్రభుత్వం భరిస్తూ ఉండేదని ఇప్పుడు 60 శాతం మాత్రమే భరిస్తూ 40 రాష్ట్రాలపై మోపడం,అలాగే పథకం యొక్క రూపురేఖలు మార్చినారని ఏ ఐ సి సి, టి పి సి సి ఆదేశానుసారం వీబి జీ రామ్ జీ చట్టానికి వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో గ్రామీణప్రాంత ప్రజలు, ఉపాధి హామీ కార్మికులు తో కలిసి పోరాడతామని అందులో పాత్రికేయులు కూడా తమ వంతు సహకారం అందించాలని కోరారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ సోనియా గాంధీ అధ్యక్షతన గతంలో యు పి ఏ ప్రభుత్వంలో రూపకల్పన చేసిన చట్టం గురించి వివరించి ఇప్పుడు కేంద్ర (బీ జె పి)ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం ముమ్మాటికి గ్రామీణ ఉపాధి హామీ కార్మిక వ్యతిరేక చట్టంగా మార్చిందని అన్నారు.రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం వచ్చిన తర్వాతనే వలసలు ఆగినాయని, గాంధీ పేరు అంటేనే నరేంద్ర మోదీ కి ఇష్టం లేదని, కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ రూపొందించిన చట్టాలని మారుస్తున్నారని రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వం మెడలు వంచేలా ఉద్యమం చేస్తామని అన్నారు.జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మాట్లాడుతూ ఏ ఐ సి సి, టి పి సి సి ఆదేశానుసారం జిల్లా కాంగ్రెస్ కమిటీ నిర్వహించే కార్యక్రమాల్లో మహిళలు,గ్రామీణ ప్రాంత మహిళా కార్మికులు భాగస్వామ్యం అవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, నగర సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవికుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండగ ముగ్గుల పోటీలు

- గెలుపొందిన వారికి బహుమతులు అందించిన ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రెసిడెంట్ రేగూరి





**నేలకొండపల్లి, జనవరి 10 ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని కోరట్లగూడెం గ్రామంలో వాసవి క్లబ్ భక్త రామదాసు కపుల్స్ నేలకొండపల్లి అధ్యక్షులు దోస్పాటి కల్పన అధ్యక్షతన సంక్రాంతి ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించడం జరిగింది. ముగ్గుల పోటీలో 65 మంది మహిళలు,వసుంధర కాలేజీ నుంచి 15 మంది మొత్తం 80 మంది మహిళలు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమానికి సంతూర్ వారి సౌజన్యంతో ఉదయ సాయి ఏజెన్సీ ప్రోపరేటర్ మాటూరి సుబ్రహ్మణ్యం సంతుర్ ప్రొడక్ట్స్ అందజేయడం జరిగింది.ఫస్ట్ ప్రైజ్ గెలుపొందిన ఆర్ సుస్మితా రాణి కి ఇంటర్నేషనల్ కార్పొరేటు అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రెసిడెంట్ రేగూరి హనుమంతరావు, న్యాయ నిర్ణీత ఇంటర్నేషనల్ డైరెక్టర్ అడ్వకేట్ కొత్త వెంకటేశ్వరరావు చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. రెండవ బహుమతి పి భవాని ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గోళ్ళ రాధాకృష్ణమూర్తి , ఏఎస్ఐ మల్లయ్య గార్ల చేతుల మీదగా అందజేయడం జరిగినదిమూడవ బహుమతి గెలుపొందిన.టీ.రోజా కు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ రేగూరి వాసవి, కోరట్లగూడెం గ్రామ సర్పంచ్ కొత్తపల్లి త్రివేణి చేతులమీదుగా బహుమతులు అందించడం జరిగింది. కన్సిలేషన్ బహుమతులు పది మందికి రీజియన్ చైర్మన్ గోళ్ళ నరసింహరావు,జోన్ చైర్మన్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, ఫాస్ట్ ప్రెసిడెంట్స్ బోనగిరి రామశాసయ్య,దోసపాటి చంద్రశేఖర్,కొత్త అరుణ, తెల్లాకుల అశోక్,జయశ్రీ కొత్త నవ్య,షరాబు పవన్, అత్తులూరి నాగలక్ష్మి ,స్వాతి,స్రవంతి, కళ్యాణి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, కొత్తపల్లి సుబ్బయ్య,వార్డ్ మెంబర్స్,వసుంధర కాలేజీ టీచర్స్,ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## పోటు పెద్ద సీతయ్య కి నివాళులు అర్పించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ

**పాలేరు ఆర్.సి జనవరి 10 ప్రజా జ్యోతి:** పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం కేశవపురం గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటు లెనిన్ తండ్రి గారైన పోటు పెద్ద సీతయ్య మృతి పట్ల రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ సంతాపం తెలియజేసి,వారి భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకోండ రాధా కిసోర్,మాజీ యంపిటిసి మాదాసు ఉపేందర్,బెల్లంకొండ కిరణ్,మీరా తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి సైన్స్ ప్రదర్శనలో త్రివేణి పాఠశాల విద్యార్థికి ద్వితీయ బహుమతి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** రాష్ట్ర స్థాయి బాలల విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2025-26 లో ఖమ్మం నగరానికి చెందిన త్రివేణి పాఠశాల విద్యార్థి అద్భుత ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. ఈ నెల 7, 8 మరియు 9 తేదీలలో మూడు రోజుల పాటు కామారెడ్డి జిల్లాలో నిర్వహించిన ఈ పోటీల్లో త్రివేణి పాఠశాల 8వ తరగతి విద్యార్థి హరి చరణ్ ప్రదర్శించిన ప్రాజెక్టు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందింది.హరి చరణ్ "క్రాప్ రెసిడ్యూ టు బయో అరోమాటిక్స్"అనే అంశంపై తన ప్రాజెక్టును ప్రదర్శించారు.వ్యవసాయ వ్యర్థాల నుండి బయో ఆధారిత రసాయనాలు ఎలా తయారు చేయవచ్చో వివరించిన తీరు న్యాయనిర్ణేతలను విశేషంగా ఆకట్టుకుంది.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయడంలో త్రివేణి పాఠశాల ఎప్పుడూ ముందుంటుందని, హరి చరణ్ సాధించిన ఈ విజయం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు.బహుమతి సాధించిన విద్యార్థిని పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీ కృష్ణ,సెంట్రల్ సైన్స్ ఆఫీసర్ సుబ్బారావు, పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్,పాఠశాల వైస్ ప్రిన్సిపల్స్ స్వప్న ,ముస్తఫా ,నయీమ్,ప్రాజెక్ట్ గైడ్ టీచర్ సుధాకర్ రావు,సైన్స్ ఇంచార్జ్ బాలాజీ ,క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ ,సందీప్ మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.



# పోటు పెద్ద సీతయ్య మృతి

- నివాళులర్పించిన సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు



**పాలేరు ఆర్.సి జనవరి 10 ప్రజా జ్యోతి:** కూసుమంచిమండలంలోని కేశవాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోటు పెద్ద సీతయ్య(76) అనారోగ్య కారణాలతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మానరావు, మండల కమిటీ సభ్యులు బిక్కసాని గంగాధర్, కర్ణబాబు, తాళ్లూరి వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శి బెల్లం నాగేశ్వరరావు, బండారి, ఇంటూరి సురేష్, రూప్లా, రవి, కొల్లు బాబురావు, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## భరణిపాడు పంచాయతీ ఆఫీస్ వద్ద హెల్త్ క్యాంపు

- పరిసరాలు శుభ్రంగా ఉంచుకొని ఎటువంటి వ్యాధులు రాకుండా ప్రజలందరూ సంతోషంగా ఉండాలి -సర్పంచ్ ప్రసాదరావు



**వేంసూరు జనవరి 10 ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని భరణిపాడు గ్రామంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ ప్రసాదరావు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి డ్రైనేజీ వ్యవస్థ లోపం లేకుండా సరి చేసుకోవాలి. ఎవరికి ఎటువంటి వ్యాధులు రాకుండా రోగాలు భారీ పడకుండా జాగ్రత్తలు పాటించాలని చెప్పారు ఈ కార్యక్రమంలోఆశ కార్యకర్త ఏఎన్ఎం, గ్రామ పెద్దలు,ఉప సర్పంచ్ లక్ష్మి మరియు గ్రామ ప్రజలు చాలామంది పాల్గొన్నారు.

## పోటు పెద్ద సీతయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించిన కూసుమంచి మంత్రి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**పాలేరు ఆర్. సి జనవరి 10 ప్రజా జ్యోతి:** పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం కేశవపురం గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటు లెనిన్ తండ్రి గారైన పోటు పెద్ద సీతయ్య మృతి పట్ల కూసుమంచి మంత్రి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సంతాపం తెలియజేసి, వారి భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు నివాళులర్పించారు.

## నర్సమ్మ మృతి కమ్యూనిస్టు పార్టీలకు తీరనిలోటు

- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు



**పాలేరు ఆర్.సి జనవరి 10 ప్రజా జ్యోతి:**ఎందరో అభ్యుదయ వాదులకు, కమ్యూనిస్టు నాయకులకు తన నివాసంలో ఆశ్రయం కల్పించి, కమ్యూనిస్టు పార్టీల ఎదుగుదలకు తోడ్పాటును అందించి ,ఎందరో కమ్యూనిస్టులకు మార్గదర్శకంగా నిలిచిన నర్సమ్మ మృతి కమ్యూనిస్టు పార్టీలకు తీరని లోటని సిపిఎం జిల్లా జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని పోచారం గ్రామంలో సాలే. నర్సమ్మ (80) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మృతదేహానికి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సమ్మ కడుపు పేదరికంలో ఉన్నా గాని ఎందరో కమ్యూనిస్టు నాయకులకు, అభ్యుదయ భావనగల వ్యక్తులకు తన నివాసంలో ఆశ్రయం కల్పించి, తన ఇద్దరి కుమారులను కమ్యూనిస్టుల వైపు నడిపించిన గొప్ప మాతృమూర్తి అని అన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# బిజెపి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

- బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి నేతృత్వంలో బహుమతుల ప్రధానం



**పాలేరు ఆర్.సి.జనవరి10 ప్రజా జ్యోతి:**
కూసుమంచి మండల కేంద్రంలో శనివారం సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు కన్నుల పండుగగా జరిగింది.ఈ కార్యక్రమంను గ్రామ పంచాయతీ సర్పంచ్ కొండా కృష్ణవేణి ,మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ గుండా స్రవంతి ఐదవ వార్డు సభ్యులు మంద నవ్య చంద్రశేఖర్ గౌడ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని కూసుమంచి మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి అన్నారు.మండల కేంద్రంలో బిజెపి జిల్లా నాయకులు, వార్డు సభ్యులు గుండా ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ ముగ్గుల పోటీలకి ఆమె ముఖ్య అతిథిగా హాజరై న్యాయనిర్ణేతగావ్యవహరించారు. 64 మంది మహిళలు,యువతులు ఈ ముగ్గుల పోటీలో పాల్గొని వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి.పోటీలో పాల్గొని రంగులతో తీర్చిదిద్దిన రంగవల్లులను స్థానిక సర్పంచ్ కృష్ణవేణి,ప్రభుత్వ డిగ్రీ కళాశాల రసాయన శాస్త్రం అధ్యాపకురాలు డాక్టర్.గుండా స్రవంతితో కలిసి ఆమె పరిశీలించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ రంగవల్లులను అద్భుతంగా తీర్చిదిద్దారని చెప్పారు.తుదపరి మొదటి,ద్వితీయ, తృతీయ విజేతలను ఎంపిక చేశారు. అనంతరం విజేతలు మొదటి బహుమతి ఎలగందుల నజీమ, ద్వితీయ బహుమతి కంది నాగమణి,తృతీయ బహుమతి సంద్ర పుష్పలతకి ఆమె బహుమతులు అందజేశారు.అదే విధంగా ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ గుండా ఉపేందర్ రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వార్డు సభ్యులు మంద నవ్య,బిజెపి నాయకు మంద చంద్రశేఖర్,పిట్టల వేణు,కాంగ్రెస్ నాయకులు తాహేర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజా బాట

- కూసుమంచి ఏడిఏ కోక్యా నాయక్




**పాలేరు ఆర్.సి జనవరి 10 ప్రజా జ్యోతి:**గ్రామాలలో విద్యుత్తు సమస్యలు పరిష్కరించేందుకు ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏడీఏ కోక్యా నాయక్ అన్నారు. శనివారం కూసుమంచి మండల పరిధిలోని లింగరం తండా గ్రామంలో ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు న్యాయమైన విద్యుత్తును సర్వర చేసేందుకు సమస్యలు పరిష్కరించేందుకు ప్రజా బాట నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బానోత్ పుష్ప రవి, ఉపసర్పంచ్ గుగులోత్ వేణు, ఏ ఈ అబ్దుల్ ఖదీర్, లైన్ ఇన్స్పెక్టర్ సురేష్, లైన్ మెన్ నాగేంద్ర, గ్రామ ప్రజలు యువకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు మండలంలో డ్యాని ఐస్ క్రీమ్ పార్లర్ ను ప్రారంభించిన సండ్ర మాజీ ఎమ్మెల్యే



**కల్లూరు జనవరి 10 ప్రజా జ్యోతి:**గత ఎన్నో ఏళ్లుగా ప్రజలు పిల్లలు ఐస్ క్రీమ్ రుచిని స్వీకరించటానికి దూర ప్రాంతాలకు కల్లూరు మండల ప్రజలు వెళ్లేవారు కానీ నేడు డ్యాని ఐస్ క్రీమ్ పార్లర్ ను కల్లూరు మండలంలోని ఏర్పాటు చేయటం ఎంతో అభినందనీయం అని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. శనివారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని వి కె ఆర్ ఫంక్షన్ హాల్ ప్రక్కన డ్యానీ ఐస్ క్రీమ్ పార్లర్ ను ముఖ్య అతిథులుగా పాల్గొని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే ప్రారంభించారు. కల్లూరులో ప్రజలు కుటుంబంతో పిల్లలతో కలిసి ఎంతో ఆహ్లాదంగా కూర్చొని ఐస్క్రీం తినే సౌకర్యాన్ని కల్పించడం ఎంతో అభినందనీయం అనే సండ్ర ప్రొప్రైటర్ రాజా ను అభినందించారు. ఐస్ క్రీమ్ మే కాక మంచి ఆహార రుచులకు కావలసిన అనేక వంటకాల సంబంధించినవి, ప్రజల మనోభావాలు తగ్గట్టుగా ఏర్పాటు చేయడం ఎంతో మంచిది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కట్ట అజయ్ కుమార్, లక్కినేని రఘు, చెన్నూరు సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు, చంద్రుపట్ల సర్పంచ్ కాటమనేని విజయలక్ష్మి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నందిగం ప్రసాద్, కమ్లి, రావుఫ్, కాటేపల్లి రజిని, జమలయ్య, ఖమ్మం పాటి రమేష్, ప్రసాద్, బి ఆర్ ఎస్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట తరలివెళ్లిన ఉద్యమకారులు



**నేలకొండపల్లి, జనవరి 10 ప్రజా జ్యోతి:**తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్లను పరిష్కరించాలని చేపట్టిన చలో సూర్యాపేట కు నేలకొండపల్లి మండలం నుంచి భారీ ఎత్తున తరలివెళ్లారు. సూర్యాపేట లో జరిగే బహిరంగ సభ కు శనివారం మండల కేంద్రంలో వాహన ర్యాలీ ని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఉద్యమకారుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఉద్యమకారుల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు ఏర్పాటులో నిర్లక్ష్యం ను సహించేది లేదని హెచ్చరించారు. ఉద్యమకారులకు స్థలం ఇంటి నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డె జగన్, మందడి వెంకటేశ్వర్లు, తీగ రాములు, మేకల వెంకటేశ్వర్లు, కాకామాను' మల్లిఖార్జునావు, అంబటి వెంకటేశ్వర్లు, బోయిన రామనాథం, గుగులోత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.